1

# “యెహోవా యొద్దనుండి ఏ మాటైనను వచ్చెనా?”

రాజైన సిద్కియా కోరికననుసరించి యిర్మీయాను చెరనుండి తెచ్చారు. సిద్కియా దేవుని మాట వినడానికి నిజంగా అభిలాషలేనివాడైనా, బబులోనీయుల చేతిలో యూదావారి గతి ఏమైయుండబోతుందోనని ప్రవక్త మూలంగా తెలుసుకోవాలనే కుతూహలం గలవాడైయున్నాడు. “యెహోవా యొద్దనుండి ఏ మాటైనను వచ్చెనా?” అని సిద్కియా యిర్మీయాను అడిగాడు (యిర్మీయా 37:17ఎ). దేవుని సేవింప వెదకుతున్నప్పుడు, అది ఎల్లప్పుడు అడుగదగిన ప్రశ్నయై ఉంటుంది. మనము రాజైన సిద్కియావలె కాక, మనం దేన్ని గూర్చి తెలిసికోవాలని వెదకినా, “యెహోవా యొద్దనుండి వచ్చిన మాటను” ఆలకించాలనే సంపూర్ణ ఉద్దేశంతో అడుగవలసియుంది. ఆరాధించ ఆయనను సమీపిస్తుండగా దేవుని ఆదేశం మనకొరకు ఏదైనా ఉందా?

ఆరాధన దేనితో కూడినదైయుందో మాదిరులను ఆరాధనకు పలు ఉదాహరణలుగా రెండు నిబంధనలనుండి Alfred P. Gibbs సూచించాడు.[1] ఈ స్టడీలో గిబ్స్ యొక్క అంతర్ దృష్టినుండి పలు పాఠాలను తీసికొంటూ, ఈ ఉదాహరణలలో రెండింటి మీద దృష్టి నిలుపుదాం: ఒకటి పాత నిబంధనలోనుండి, మరియొకటి క్రొత్త నిబంధనలోనుండి. ఆరాధనలో దేవుడు ఏమి కోరుతున్నాడో వాటి రెండింటికి నకలులో కనబడుతున్న స్పష్టమైన సామ్యాలను తెలుపుతున్నందున వీటిని ఎన్నుకోడం జరిగింది.

ఇస్సాకును బలియర్పించడానికి మోరీయా దేశమునకు దేవుడు అతని పిలిచినప్పుడు, అబ్రాహాముచే ఆరాధన చేయబడింది ఒకటి (ఆదికాండము 22). నూతనంగా జన్మించిన రాజైన యేసును పూజించడానికి తూర్పు దేశమునుండి వచ్చిన జ్ఞానులు చేసింది మరొకటి (మత్తయి 2). ఈ రెండింటిలో ఏదియు సంఘ కూడిక ఆరాధనకు ఉదాహరణ కాదనేది అంగీకరించక తప్పదు, అయినా దేవునినుండి స్పష్టమైన ఆదేశాలు వారు పొందినప్పుడు వారు ఎలా ఆరాధించారో ఆ రెండింటిలోను గోచరిస్తాయి. అది ఎక్కడ జరిగినా, నిజమైన ఆరాధనలో కొన్ని గుణగణాలు కన్పిస్తాయి.

ఆరాధనకు సంబంధించి ఈ ఉదాహరణలలో మొదటి లక్షణమేమిటంటే, దేవుని ఆదేశంచే అవి ఆరంభించబడ్డాయి. నిర్దిష్టమైన ఆదేశాలను దేవుడు జారీచేయక ఉండినట్టయితే, అబ్రాహాము మోరీయా దేశం వెళ్లవలసిన హేతువు ఉండేది కాదు (ఆదికాండము 22:2). నడిపించు నక్షత్రాన్ని దేవుడు వారికి యివ్వకయుండినట్టయితే, యేసు జన్మించిన బేత్లెహేమునకు జ్ఞానులు దీర్ఘ ప్రయాణం చేసియుండేవారు కారు

(మత్తయి 2:2). నక్షత్రాన్ని వెంబడించాలని వారికి ఎలా తెలిసిందో లేదా యేసు జన్మ స్థలానికి అది వారిని ఎలా నడిపించిందో అనే వివరాలు మనకు తెలియవు. వారిని నడిపించడానికి దేవుడు నక్షత్రాన్ని ఉపయోగించాడని మాత్రమే మనకు తెలుసు. ఈ నక్షత్రాన్ని గూర్చి మనం యింకా ఏమని తీర్మానం చేసినా, ఈ ఒక్క విషయం బహు స్పష్టంగా ఉంది: అది దైవికమైన నడిపింపును సూచిస్తుంది.

ఈ ఉదాహరణలలో రెండవ లక్షణం ఏమంటే, వీటిలో ప్రతి ఒక్కటి కూడ దేవుని ఆదేశానికి విశ్వాసపు ప్రత్యుత్తరమైయుంది. ప్రశ్నగాని సంశయముగాని లేక లోబడినవాడై అబ్రాహాము ముందుకు సాగాడు. మరునాటి ఉదయాన పెందలకడ లేచి, తన గాడిదకు గంత కట్టి, కట్టెలను దానిమీద పెట్టాడు. తనతో కూడ వెళ్లడానికి యిద్దరు పనివారిని సిద్ధపరచి, ఇస్సాకును పడకమీదనుండి లేపాడు, మోరీయా దిశగా పయనం సాగించాడు.

యెహోవా యొద్దనుండి వచ్చిన వాక్కు ప్రకారం ఆరాధన యొక్క యితర గుణగణాలను ఎక్కువ దగ్గరగా చూద్దాం.

## దేవునిచే ఆరాధన నిర్దేశింపబడుతుంది

దేవుడు నరునికి యిచ్చిన మొట్టమొదటి ఆదేశాలలో ఆరాధనకు సంబంధించిన గైడ్‌లైన్స్ ఉన్నాయి (ఆదికాండము 4:3-8; హెబ్రీయులకు 11:4). ఆరాధించడంలోని దేవుని ఆదేశాలను అనుసరించడంలో కయీను తప్పిపోయినందున అతనికి కలిగిన ఆగ్రహం మొదటి హత్యకు ప్రేరేపించింది. దేవుడు నరుని తనతో సమాధానపరచుకొనడం అనే యత్నాన్ని బయలుపరచే కథ అంతా; ఈ ప్రయత్నంలో నరుడు ఎలా ప్రత్యుత్తర మిచ్చాడో యిది చూపుతోంది. ఆరాధనలో దేవుడు చూపించిన షరత్తులలో సరియైన ప్రత్యుత్తరం వ్యక్తపరచినట్టు దాదాపుగా ఎల్లప్పుడు మనం చూస్తాం. వాస్తవానికి బైబిల్లోని ప్రతి పుస్తకంలో ఆరాధనను గూర్చిన సమాచారము మరియు/లేదా ఆరాధనను గూర్చిన ఆదేశం ఉంది.

మన పారంపర్యమో లేక వ్యక్తిగత ఇష్టమో మనకు మార్గదర్శక నక్షత్రం కాకూడదు. లేదా మనకు ఏది బాగుంటుందో దానిని బట్టి మనం నడుచుకోకూడదు. మనం ఎలా ఫీల్‌కావాలో దేవుడు ఎన్నడూ చెప్పలేదు. మనం ఎలా నడవాలో దాన్ని ఆయన మనకు తెలియజేస్తాడు. ఆరాధనలో ఏమి జరగాలో అనేదానికి ఫీలింగ్ అంత మంచి సూచన కాదు. ఫీలింగ్స్ అనేవి ఒక వ్యక్తికి మరో వ్యక్తికి వ్యత్యాసంగా ఉంటాయి. ఒకనికి ఏది ఉత్సాహం కలిగిస్తుందో అది మరియొకనిని కుళ్లగొట్టవచ్చు. దైవికంగా నడిపింపబడే కార్యాలను ఫీలింగ్స్ వెంబడిస్తాయి. ఆరాధన అనేది ఉద్వేగపు అంతస్థు కాదు. అది మెదడుకు సంబంధించిన అభ్యాసం కానేకాదు. శరీర, ప్రాణాత్మల అంతటిలోనికి - నిజమైన ఆరాధన మనలోని ప్రతి అంగాన్ని తాకుతుంది. అది మనలను పట్టుకొని సర్వశక్తుని ఎదుట మన వ్యక్తిత్వమంతటిని నిలుపుతుంది. అక్కడ ప్రకాశమానమైన తన వెలుగులో మనం చలికాచుకుంటాం.

## ఆరాధన లోబడే హృదయంనుండి లేస్తుంది

దేవుని ప్రజలపట్ల వారి అనుదిన పరిచర్యలో యాజకులకొరకైన గైడ్‌లైన్స్‌ను స్థిరపరచిన రికార్డు లేవీయకాండము అపవిత్రులైన జనులకును పరిశుద్ధ దేవునికి మధ్య వారు మధ్యవర్తిత్వం జరుపుతుండగా యాజకులు పరిశుద్ధతను నిలుపుకోడం మీద గొప్ప ఎంఫసిస్ పెట్టబడింది (గట్టిగా నొక్కి చెప్పబడింది). ఎక్కువమందికి లేవీయకాండం చదవడం అంటే అంత యిష్టంగా గాని, సులభంగా గాని ఉండదు. మామూలుగా చదివేవారికి, ఈ పాత నిబంధన గ్రంథం సంబంధం లేనిదిగాను, నేటి ప్రజలకు అది తాకనిదిగాను కన్పించవచ్చు. అయినా దేవుని ప్రజలు ఏ తరమువారైనా ఎక్కడ ఉండాలో ఆ కేంద్రస్థానాన్ని గూర్చి లేవీయకాండము యొక్క ముఖ్యాంశము తెలియజేస్తుంది. దేవుని సమీపించడాన్ని గూర్చి, దేవునితో సంబంధం కలిగియుండడాన్ని గూర్చి, ఆయనతో పరిశుద్ధ సానిధ్యాన్ని నిలబెట్టుకొనడాన్ని గూర్చి అది తెలుపుతుంది. దేవుని సమీపించడం బహు తీవ్రమైన విషయం, నరునికి ప్రసాదించబడిన మహా గొప్ప భాగ్యమది. నరుడు ఆయనను ఎన్నడు చులకనగా సమీపించకూడదు సరిగదా, మన సొంత యోచనలతో మనం అలా చేయ ప్రయత్నించ కూడదు.

యాజకుల కొరకు వివరముగా తెలుపబడిన విధులు, కట్టడుల మధ్య, యాజకులు తమ మొదటి దినపు పనిని ఎలా ఆరంభించాలో ఆ కథను చెప్పడానికి దేవుడు సమయం తీసికొన్నాడు (లేవీయకాండము 9:8–24). ఆ దినపు ఆయా బలుల ముగింపులో, "యెహోవా సన్నిధినుండి అగ్ని బయలువెళ్లి బలిపీఠము మీదనున్న దహనబలి ద్రవ్యమును ... కాల్చివేసెను" (లేవీయకాండము 9:24). మరునాడు సంభవించినది ఈనాటి ఉత్సాహధ్వనిని ఆనందాన్ని విలాపంగా మార్చివేసింది. కథ కేవలం రెండు వచనాలలోనే చెప్పబడింది; కాని మృదువైన ఆ గద్దింపు త్వరగా మరువబడేది కాదు. అహరోను కుమారులైన నాదాబు, అబీహులు ఆ దినపు బలులన్నిటిలో, యాజకులైయుండి అతనికి సహాయపడినవారే, దేవుని ఆదేశం ప్రకారం కాని అర్పణతో దేవుని సమీపింప జూచారు (లేవీయకాండము 10:1, 2). బలిపీఠం మీదనున్న బలిని దహించడానికి దేవుని యొద్దనుండి బయలువెడలిన అగ్ని నాదాబు, అబీహులను దహించగా, "వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి." వారు అర్పించిన అగ్ని "వేరొక అగ్ని," లేక "అపవిత్రమైన అగ్ని." తన్ను ఆరాధించడంలో నిర్దిష్టమైన అగ్నిని ఉపయోగించుడని ఆయన వారికి ఆజ్ఞాపించాడు. ఆ ఆదేశాన్ని వారు అనుసరించలేదు. "వారు – క్రొత్తగా నియమింపబడిన యాజకులు – దేవుడు ఆజ్ఞాపించనిదాన్ని ఎంత సదుద్దేశంతో చేసినా, వారు చేసింది దేవుడు వద్దని ఆజ్ఞాపించిందే" అని ఒక వ్యాఖ్యానకర్త అన్నాడు.[2] "దేవుడు తన సొంత షరత్తులమీద ఆరాధింపబడ అధికార పూర్వకంగా కోరుతున్నట్టు ఇశ్రాయేలుకును మరియు సమస్త భవిష్యత్ తరాలకును శక్తివంతమైన ప్రతిపాదన చేస్తున్నాడని" మరొక వ్యక్తి అన్నాడు.[3] ఆ మనుష్యులు అతి ధైర్యంగా ప్రవర్తించారు. దేవుడు కోరినదేదో అదే మనం జరిగిస్తున్నట్టు అన్నివేళలా తలంచుతూ, మనం అతి ధైర్యంగా ప్రవర్తించవచ్చు. ఉదాత్తమైన సత్యమేమంటే, దేవుడు మాట్లాడితే, ఆలకించడానికి మనం సిద్ధంగా ఉండాలి. దేవుని బయల్పాటుకు విధేయతతో కూడిన జవాబిచ్చినప్పుడు మాత్రమే క్రమబద్ధమైన ఆరాధనయై ఉంటుంది.

ఆరాధన అనేది పద్ధతికి మిన్నయైనదైయుండగా, మనం అనుసరించవలసిన ప్రత్యేకమైన ఆదేశాలను యిచ్చిన సంగతి మరచిపోకూడదు. నిబంధన మందసముతో ఇశ్రాయేలీయులకు కలిగిన అనుభవం ఈ సత్యాన్ని ఉదహరిస్తుంది. పర్ణశాలయు, అందలి ఉపకరణములును ఆరాధనలో ఉపయోగించబడ్డాయి. నిబంధన మందసం దేవుని ప్రసన్నతకు అత్యంత ప్రధాన ప్రాతినిధ్యంగా ఉంది. ఆ మందసం పైగా కెరూబుల మధ్య కరుణాపీఠంపై దేవుడు నివసించేవాడు. ఏలీ యాజకుడైయుండగా, ఫిలిష్తీయులు మందసాన్ని పట్టుకున్నారు; కాని వారు త్వరలోనే దాన్ని యింటికి పంపారు. ఎందుకంటె మందసాన్ని ఎక్కడ ఉంచినా, ఫిలిష్తీయులు ఆ ప్రాంతంలో శపింపబడ్డారు. ఫిలిష్తీయులతో మందసం ఉన్నదంతా ఏడు మాసాలు మాత్రమే. దాన్ని తిరిగి ఇశ్రాయేలీయుల యొద్దకు ఎలా పంపాలో తెలియక, ఫిలిష్తీయ యాజకులును శకునగాండ్రును క్రొత్త బండి నిర్మించ తీర్మానించుకున్నారు. ఆ బండిమీద, వారు ఆ మందసాన్ని పెట్టి, బంగారు బహుమానాలతో పాలిచ్చు ఆవులను బండికి కట్టారు, వాటి దూడలను వెనుకకు తీసికొన్నారు. ఎన్నడూ బండి మోయని ఆ ఆవులను విడిచిపెట్టగా, అవి సహజంగానే తన పిల్లలను వెదుకుతూ ఎక్కడికో పోతాయి. ఆ ఆవులు ఆ బండిని బేత్‌షెమెష్‌వరకు కొనిపోయాయంటే, వారిమధ్య ఆలాటి విపత్తును కలిగించినవాడు దేవుడేయని తీర్మానాన్ని ముందుగానే చేసికొన్నారు. అలా కాకుంటే వారు శపింపబడలేదు, కాని దురదృష్టాలు కేవలం ఆ సమయంలో తటస్థించాయని వారు తలంచబూనారు. ఆ ఆవులు తిన్నగా బేత్‌షెమెష్ వెళ్లాయి. అక్కడనుండి, మందసము అబీనాదాబు యింటికి కిర్యాత్‌జాలీమునకు కొనిపోబడింది. అక్కడ అది 20 సంవత్సరాలు నిలిచిపోయింది.

దావీదు రాజయ్యాక, దైవ సాన్నిధ్యం కొరకైన అతని వాంఛ దేవుని మందసాన్ని యెరూషలేమునకు తరలించేలా ప్రేరేపించింది. అతడు తన అధిపతులను, నాయకులను ఆలోచన అడిగాడు. మందసం యెరూషలేములోనే ఉండడానికి వారు సమ్మతించారు. చాల కాలంగా తన నామం ఎక్కడ స్థాపించడానికి దేవుడు కోరుకున్నాడో అక్కడ వారు దేవుని సమీపించలేదు. 20 సంవత్సరాలకు ముందుగా ఫిలిష్తీయులు చేసిన విధంగా, ఇశ్రాయేలీయులు ఆ మందసాన్ని క్రొత్త బండిమీద పెట్టారు; ఉజ్జాయును, అహ్యోయును ఆ బండిని తోలారు. వారు మహోత్సవంతో పాటలు పాడుతూ వాయిద్యాలు వాయించుతూ, నాట్యమాడుతూ సాగారు. వారు నాకోను కళ్లం వద్దకు వచ్చేసరికి ఎద్దులకు కాళ్లు జారాయి. బండిమీదనుండి మందసం పడిపోయేలా ఉజ్జా తలంచి, దాని నిలబెట్టగోరి తన చెయ్యి మందసాన్ని పట్టుకొన్నట్టుంది. తక్షణమే, యెహోవా సన్నిధిని అతడు చనిపోయాడు (2 సమూయేలు 6:1-10; 1 దినవృత్తాంతములు 13:1-10). “యెహోవా కోపము ఉజ్జామీద రగులుకొనెను ... దేవుడు ఆ క్షణమందే అతని మొత్తగా అతడు అక్కడనే దేవుని మందసమునొద్ద పడి చనిపోయెను” అని 2 సమూయేలు అంటుంది (6:7).

ఇశ్రాయేలీయులు వారి అధిపతులను, నాయకులను సంప్రదించారే గాని, దావీదు గాని అతని సలహాదారులు గాని దేవుని వద్ద విచారణ చేసినవారు కారు. ఆ సంభవమంతా భయభక్తులు లేకుండా జరిగింది కాదు - వారు కపటము గలవారై ఉన్నందున అలా

జరుగలేదు, కాని మందసాన్ని తరలించడంలో దేవుని చిత్తానికి వ్యతిరేకంగా వారు నడిచారు. దావీదు బహుగా వ్యాకులపడ్డాడు. మందసాన్ని యెరూషలేమునకు ఎలా తరలించాలో అతనికి తెలియలేదు. ఓబేదెదోము యింటి వద్ద దానిని మూడు నెలలు ఉంచారు.

ఓబేదెదోము ఆశీర్వదించబడ్డాడని దావీదు వినేవరకు మందసాన్ని యెరూషలేము తరలించాలనే ప్రయాసను, ప్రయత్నాన్ని తిరిగి నూతనంగా ఆలోచించలేదు. ఈ సమయంలో, మందసాన్ని తరలించే సరియైన మార్గమేదో అతడు పరిశోధించినట్టున్నాడు. యాజకులు మందసాన్ని మోయకపోవడంవలన ఆపద సంభవించినట్టు అతడు గమనించాడు - వారు ఆ విషయంలో యెహోవా యొద్ద విచారణ చేయలేదు (1 దినవృత్తాంతములు 15:13). కేవలం లేవీయులు మాత్రమే దాన్ని మోయాలని అతడు గ్రహించాడు "-వారు తప్ప మరి ఎవరును దేవుని మందసమును ఎత్తకూడదని దావీదు ఆజ్ఞ ఇచ్చెను" (1 దినవృత్తాంతములు 15:2బి).

మరల, ఆ ఉత్సవమును జరిపించడానికి అతడు ఇశ్రాయేలీయులను సమకూర్చాడు. ఏదియెలాగున్నా, ఈసారి, అహరోను సంతతివారిలో 862 మందిని సహాయం కొరకు పిలిచాడు. అతడు యాజకులను పిలిచి వారితో యిలా అన్నాడు: "-లేవీయుల పితరుల సంతతులకు మీరు పెద్దలైయున్నారు. ... కావున ఇప్పుడు మీరును మీవారును మిమ్మును మీరు ప్రతిష్ఠించుకొని, నేను ఆ మందసమునకు సిద్ధపరచిన స్థలమునకు దాని తేవలెను" (1 దినవృత్తాంతములు 15:12). "తరువాత లేవీయులు యెహోవా సెలవిచ్చిన మాటనుబట్టి మోషే ఆజ్ఞాపించినట్లు దేవుని మందసమును దాని దండెలతో తమ భుజముల మీదికి ఎత్తికొనిరి" (1 దినవృత్తాంతములు 15:15) గనుక ఈసారి విజయవంతంగా మందసం తరలింపబడింది. దావీదువలె మనం కూడ దేవుని సన్నిధానంలో ఉండగోరితే, దేవుని సింహాసనాన్ని సమీపించడంలో నిష్కపటమైన తప్పు మార్గంలో దావీదు చేసిన దానినుండి మనం పాఠం నేర్చుకోవాలి.

## ఆరాధన దేవుని కేంద్రంగా నిలుపుకునేది

ఆరాధనకు పాత్రుడు దేవుడు అనే విషయాన్ని వాక్య విద్యార్థి ఎవడును ప్రశ్నించడు. "స్తుతియాగము చేసి" "మన జిహ్వాఫలము అర్పించవలసినది దేవునికి మాత్రమే" (హెబ్రీయులకు 13:15). దేవుని ప్రజలమైన మనకు ఆరాధన అతి ప్రాముఖ్యమైనదై ఉంటుంది. "నీ మార్గంలో వెళ్లు" అనే తత్వంచే ఏలబడుతున్న ఈ లోకంలో ఆయన ఆదేశాలను వెదకడం కష్టమైన విధానమే. ఎక్కువమంది శ్రోతలను ఆకర్షించి వారు తిరిగి వచ్చేలా చేసేదానిమీద మనం ఎక్కువగా ఆలోచించ చూస్తాం. ఎక్కువమంది శ్రోతలుంటే ఉత్సాహపూరితమైన ఆరాధనా అనుభవం కలుగుతుందని మనం భావించవచ్చు. దేవుడు అనుగ్రహించిన తలాంతులను ఆరాధనలో ఉపయోగించే అవకాశం నాయకులకు ఉండాలని మనం ఆలోచింప శోధింపబడవచ్చు. మన ఆరాధనకు కేంద్రమైయున్న ఆయననుండి మన దృష్టిని కోల్పోవడంవలన ఆరాధన లోతులేనిదై

ఆత్మ సంబంధంగా తక్కువ క్షేమాభివృద్ధి కలిగించేదిగా మారిపోతుంది. ఆలాటి ఆరాధన ఆత్మకంటె దేహానికి యింపుగా ఉంటుంది. దేవుని పరిశుద్ధతను అది బలి చేసినట్టు అవ్వడం తప్ప దేవుని సింహాసనం ఎదుట శరీర సంబంధమైన కోర్కెలకు స్థానమే లేదు. మనం ఆరాధించేటప్పుడు మనం చేసేది శరీరానికే అప్పీల్ చేసేదైయుంటే, అప్పుడు మనం నిజంగానే ఆరాధన చేయడం లేదు. "అహం, దాని సమస్త వేరైన రూపాల్లో, దేవుని సముఖంలోనికి చొరబడడానికి వెదకుతూ ఉంటుంది."[4]

బహు తరచుగా, దేవుని స్వరం గాకుండ నవత్వము ఎక్కువ బిగ్గరగా పలుకుతుంది. నాగరికత యొక్క డిమాండ్స్, దేవుని డిమాండ్స్‌కంటె ముందుగా వెళ్లుతూ ఉంటాయి. David Wells బహు బాగా చెప్పాడు,

> ప్రతి వ్యక్తి యొక్క మానసిక స్థితిలో నవత్వపు విలువలు తెలుపుతూ ఒకదానితో ఒకటి ముడివేసే విధానంలో దాడిచేసి స్థిరపడుతున్నాయి. నవత్వమంటే కేవలం మానవ ఆకలిని, ఆలోచనా విధానాన్ని, విలువలను పునర్నిర్మాణము చేసే శక్తిగలదైయుంది. దాన్ని బైబిలు భాషలో పెట్టాలంటే, ప్రస్తుతపు లౌకికమైయుంది.[5]

ఆరాధకుని తృప్తిపరచడానికిని, కోర్కెలను సఫలపరచుకొనడానికిని నిజమైన ఆరాధన దేవునిచే చిత్రింపబడినందున, స్వయం సాఫల్యత అనే ఉద్దేశంతో సంబంధం కలిగిన దానిలో గర్భితమైన సమస్య ఉంది. ఈ సమస్యకు దైవతత్వ శాస్త్ర పదం "anthropocentrism." ఇంత పొడవైన మాటకు "మనిషియందు కేంద్రీకరింపబడిన" అని అర్థం.[6] మనలో ఒక భాగం దేవుని ఆలకించడానికి కష్టపడుతుంది, మనలో ఒక భాగము శరీరమునకు లోబరచుకొనగోరుతుంది. దేవుని సింహాసనం ఎదుట శరీరము ఏ సాఫల్యాన్ని పొందనేరదు.

ఆరాధన జరుగుతున్నప్పుడు, "నీతికొరకు ఆకలిదప్పులుగలవారు నింపబడుతున్నట్టే" (మత్తయి 5:6), దేవుడు ఆరాధకుని పాత్రను నింపుతాడు. ఆరాధన అనే పేరుతో ఒకడు తన వ్యక్తిగతమైన కోర్కెలను తీర్చుకొనడంలో మునిగియుండడం దేవునిచే నింపబడడమనేవి ఒకటే కాదు. ఆరాధన మానవ అవసరతలను తీర్చాలి తీర్చుతాయి, అయితే భౌతికమైన లేక ఉద్వేగ అనుభవానికి సంబంధించిన స్థాయిలో పైపైననే అది తీర్చేది కాదు. నిజమైన ఆరాధన కచ్చేరిగాని లేక సంగీత వాయిద్యాలతో ఉద్వేగపు ఆవేశాన్ని రేపేది కాదు. మన రక్షకునికిని, దేవునికిని మహిమయు, ఘనతయు యిచ్చునట్లు స్తుతించడానికి ఆత్మతో నింపబడడం అవసరం. అది తిరిగి ఆరాధకుని ఆయన శక్తితోను, ప్రసన్నతతోను నింపుతుంది. ఆరాధన అనేది తనను మరియు వ్యక్తిగతమైన అత్యాశలను హెచ్చించుకొనడం కాదు, కాని స్వప్రయోజనాన్ని అర్పణ చేసికొనడమైయుంటుంది. ఒకని ఘనతను లేక విలువను గౌరవాన్ని అది పెంచుకొనడానికి సంబంధించింది కాదు, కాని స్తుతికి, ఘనతకు పాత్రుడు ఒక్కడేయని దేవుని గుర్తించడానికి సంబంధించినదైయుంది.

మన అక్కరకు దేవుడే కేంద్ర స్థానమైనప్పుడు, దేవుని అక్కరకు మనం కేంద్రంగా మారిపోతాం. మనం మనలను తగ్గించుకొన్నప్పుడు, ఆయన మనలను హెచ్చిస్తాడు (యాకోబు 4:10). అన్ని రమ్యమైనవి మనకు జరగాలని మనం ఆయనను ఆరాధించం

సరిగదా, మనకే “కీడు” సంభవింపకుండ చేయడానికి దేవునిని అది బందాకోరు చేయదు (దేవుని బాధ్యునిగా చేయదు). ఆయన దేవుడు గనుక మనం దేవుని ఆరాధిస్తాం.

ఆరాధన మూడు స్థాయిల్లో జరుగుతుందని Wendell Willis తెలిపాడు.[7] మొదటి స్థాయిని అతడు “రస జ్ఞాన సంబంధమైన అనుభవము” అని పిలిచాడు, భక్తిపూర్వకమైన భయము కలిగియుండడం. ఈ స్థాయిలో తన్నుతాను ఉపేక్షించుకొని దేవుడు తన విధానాన్ని జరిగించుకునే అంగీకరించడం బహు కష్టతరమైయుంటుంది. ఈలాటి ఆరాధన మంచి ఫీలింగ్‌నిస్తుంది. వ్యక్తిగతమైన సొగసు దివ్యత అనే భావనకు యిది చెప్పుకుంటుంది. రెండవది, “నైతిక స్థాయి” అని విల్స్ పిలిచాడు. ఈ స్థాయిలో దేవుని కొరకైన మన అభినందన చురుకైన ప్రత్యుత్తరానికి మనలను కదిలిస్తుంది. విల్స్ వర్ణించే మూడవ స్థాయి “భక్తి సంబంధమైనది,” ఈ స్థాయిలో, దేవుడు తనను మనకొరకైన తన ఉద్దేశాన్ని బయలుపరచుకొనడానికి పూనుకున్నట్టి అవగాహన మనకు కలుగుతుంది. ఈ అవగాహన ఆయన విలువను గుర్తించే స్పందనను (ప్రత్యుత్తరాన్ని) కోరుతుంది (అధికార పూర్వకంగా అడుగుతుంది). ఆలాటి స్పష్టమైన గ్రహింపు దేవుని మాటలు ఆలకించడంవలనను ఆయన వాక్యమునకు అనుగుణంగా లోబడడంవలనను వస్తుంది.

## ముగింపు

బైబిలు పాతగిలినదైనట్టు, నాగరికతపరంగా సంబంధం లేనిదని కొందరు తలంచుతున్నప్పటికి, ఆరాధనలో నడచుకొనే పద్ధతికి దేవుని వాక్యం అధికారంగా నిలిచి ఉంటుంది. ఆయన మన ప్రవర్తనను ఆదేశిస్తుండాలి – నాగరిక వాతావరణం లేదా జనుల ఉద్దేశాలు ఎలాగున్నప్పటికి యిలాగే జరగాలి. ఆరాధన ఆరాధకుని లేవనెత్తుతూ క్షేమాభివృద్ధి కలిగించాలి. (1 కొరింథీయులకు 14:3–5, 12, 17, 26, 31ని రివ్యూ చేయి.) ఏదియెలాగున్నా, ప్రభువునందు భద్రపరచబడిన విశ్వాసులకు ఆరాధన లేవనెత్తేదిగా ఉన్నా, దేవుని ఎరుగనివారికి అది సంబంధితమైనది కానట్టును విసుగు కలిగించునట్టును ఉండవచ్చు. దేవుని ప్రజలు, దేవుని కేంద్రంగా ఉంచుకొని, వారి జీవితాలకు కేంద్ర స్థానంలో వాక్యం నడిపించే ఆరాధన కలిగియున్నప్పుడు, వారి మధ్య ఆయన దీవెనలు కుమ్మరించబడతాయి. అవిశ్వాసులనుగాని లేదా విశ్వాసపు సరిహద్దుల్లో ఉన్నవారిని గాని దేవుని ప్రసన్నతకు లేక సన్నిధానానికి నిజంగా ఈడ్చుకొని రావాలంటే, ఇది జరుగుతున్నట్టు కన్పించాలి. మన ఆరాధన దేవుని కేంద్రంగా చేసినదై ఆయన వాక్యోపదేశాన్ని ప్రతిఫలింపజేసేదై ఉండవలసిన ఒక హేతువేమంటే, సంఘ కూడికలోనికి వచ్చిన అవిశ్వాసులు దేవుని వాక్యంచేత ఒప్పింపబడి దేవుడు నిజంగా మన మధ్యనున్నాడని ఎరుగుదురు (1 కొరింథీయులకు 14:24, 25).

ఈ పాఠం యొక్క భావాన్ని Ron Carlson చే చేయబడిన ప్రతిపాదన సంగ్రహం చేస్తుందని అంగీకరించవలసియుంటుంది: “మనం క్రైస్తవ నాగరికతను నిలబెట్టవలసి యుంటే, అంటే ప్రస్తుతపు ట్రెండ్స్‌ని (లోకపు తీరులను) అరికట్టాలంటే, దేవుని వాక్యముపై మనం కేంద్రీకరించాలి. ...”[8]

సూచనలు

[1]Alfred P. Gibbs, *Worship: The Christian's Highest Occupation*, 2d ed. (Kansas City, Kans.: Walterick Publishers, n.d.), 19-25. [2]F. Meyrick, in *The Pulpit Commentary*, vol. 2, *Leviticus and Numbers*, ed. H. D. M. Spence, and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 149. [3]Aubrey Johnson, *Music Matters in the Lord's Church* (Nashville: 20th Century Christian, 1995), 15. [4]Gibbs, 216. [5]David F. Wells, *God in the Wasteland: The Reality of Truth in a World of Fading Dreams* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1994), 29. [6]Jack Hayford, *Worship His Majesty* (Dallas: Word Publishing, 1987), 47. [7]Wendell Willis, *Worship*, The Living Word Series (Austin, Tex.: Sweet Publishing Co., 1973), 5-6. [8]Ron Carlson, *Comatose Christianity: A Wake-up Call for Christians* (Nashville: Christian Communications, 1989), 5.